నవభూమి
www.navabhoomi.in
5 విజయవాడ
శుక్రవారం
18, జులై,2025

# గంగన్నగూడెం కోపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులుగా కూచిపూడి వెంకట కిషోర్ (బాబి)

**దెందులూరు జులై 17 నవభూమి :** దెందులూరు మండలం గంగన్నగూడెం కోపరేటివ్ సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులుగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కూచిపూడి వెంకట కిషోర్ అలియాస్ బాబి, డైరెక్టర్లుగా మరీదు సత్యనారాయణ, మరో డైరెక్టర్ గా సోదిమెళ్ళ అచ్చమ్మ గంగన్నగూడెం సొసైటీ కార్యదర్శి కాకాని శేఖర్, సహకార సంఘం బ్యాంకు అధికారితో కలిసి గంగన్నగూడెం సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులుగా కూచిపూడి వెంకట కిషోర్ అలియాస్ బాబి ప్రమాణ స్వీకారం చేశారు. సందర్భంగా నూతన అధ్యక్షులు బాబిని డైరెక్టర్లు మరీదు సత్యనారాయణ చోదిమేళ్ల ఆచమ్మలను గ్రామపంచాయతీ సర్పంచ్ ఉప్పలపాటి లక్ష్మణరావు, గ్రామ టిడిపి అధ్యక్షులు త్రిపురనేని అమర్నాథ్, గంగన్నగూడెం గ్రామ ఉప సర్పంచ్ బొల్లినేని త్రిలోక చంధు, నెల్లూరు నగేష్, తదితరులు ఉన్నారు. తొలుత గంగన్నగూడెం గ్రామంలోని శ్రీ రామాలయంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ కమిటీతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శనం చేసుకున్నారు. అనంతరం శాస్త్రవేత్తంగా గంగన్నగూడెం సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులుగా కూచిపూడి వెంకట కిషోర్ బాబి బాధ్యతలు తీసుకున్నారు



# గ్రామంలోని ప్రజలందరూ బాగుండాలని గంగానమ్మ అమ్మవారికి ఆషాడం సారె అందజేత




**దెందులూరు జులై 17 నవభూమి :** దెందులూరు మండలం గాలాయగూడెం గ్రామపంచాయతీలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో పాడిపంటలతో ఆరోగ్యంగా ఉండేలా చూడు తల్లి అని గ్రామదేవత గంగానమ్మ తల్లికి తోట అచ్చయ్య తోట జయరాజు, తోట అశోక్ గ్రామస్తులు కోరుకుని ఆషాడం సారెను అందజేశారు. ప్రత్యేక పూజలు నిర్వహించి సంప్రదాయబద్ధంగా బంధుమిత్రులతో కలిసి అమ్మవారికి ఆషాడం సారేను అందించారు. ఈ ఆషాడం సారే కార్యక్రమంలో కులమతాలకు అతీతంగా గాలాయగూడెం గ్రామస్తులు పాల్గొన్నారు

# చాటపర్రులో పారిశుద్ధ్యపై ప్రజలకు అవగాహనకు ప్రత్యేక చర్యలు

## చాటపర్రు పంచాయతీ కార్యదర్శి పెంటపాటి శ్రీనివాస్ వర్మ



**దెందులూరు జులై 17 నవభూమి :** దెందులూరు నియోజకవర్గం ఏలూరు రూరల్ మండలం చాటపర్రు గ్రామంలో పారిశుధ్య పై గ్రామస్తులకు అవగాహన కలిగిస్తూ పారిశుధ్య పరిరక్షణకు గ్రామస్తులందరూ సహకారం అందించాలని తడి చెత్తా పొడి చెత్త వేరువేరుగా ఉంచాలని చాటపర్రు పంచాయతీ కార్యదర్శి పెంటపాటి శ్రీనివాస్ వర్మ అన్నారు. ఇళ్ల చుట్టూ మురుగునీరు నిలువ లేకుండా చూసుకోవాలని సూచించారు. చాటపర్రులోని పారిశుద్ధ్య పనులను చాటపర్రు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ వర్మ దగ్గరుండి పారిశుధ్య పరిరక్షణ పనులు డ్రైనేజీ పనులు చేయించారు. ప్రభుత్వ లక్ష్యాలకు అను గుణంగా ప్రతి ఒక్కరు పని చేయాలని పంచాయతీకి సంబంధించిన అన్ని రకాల పన్నులను సరైన సమయంలో సక్రమంగా చెల్లించి గ్రామ అభివృద్ధికి అందరూ సహకారం అందించాలని చాటపర్రు పంచాయతీ కార్యదర్శి పెంటపాటి శ్రీనివాస్ వర్మ కోరారు

# ఎమ్మెల్యే ఏలూరి కృషిని తప్పుగా చిత్రీకరించిన బులుగు పత్రికపై మండిపాటు

## తప్పుడు కథనాలతో రైతులను అపహాస్యం చేయొద్దు

## రైతు గుదిబండి సుబ్బారెడ్డి ఆగ్రహం

**పర్చూరు, జూలై 17 (నవభూమి)** పొగాకు రైతుల సమస్యల పరిష్కారంలో కీలకంగా వ్యవహరిస్తున్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుపై తప్పుడు ప్రచారం చేస్తూ రైతుల మనోభావాలను దెబ్బతీసేలా బులుగు పత్రిక రాసిన కథనంపై బర్లీ రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శాంతియుత వాతావరణాన్ని దెబ్బతీసే విధంగా తప్పుడు కథనాలు ప్రచురించడం బాధాకరమని అన్నారు. రైతు గుదిబండి సుబ్బారెడ్డి మాట్లాడుతూ పాడైన పొగాకును ఎరువుగా వాడేందుకు మాత్రమే తొక్కించాను. మిగిలిన సరుకును అమ్మకానికి సిద్ధం చేశాను. సాక్షిలో వచ్చిన కథనం పూర్తిగా తప్పుడు దుష్ప్రచారం" అని ఖండించారు. తాను 40 ఎకరాల పొగాకు సాగు చేశానని, ప్రభుత్వ యాప్‌లో రిజిస్ట్రేషన్ కూడా పూర్తయిందని తెలిపారు. కంపెనీలు కొనుగోలుకు ముందుకు రాకపోయినా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రభుత్వంతో కలిసి మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు గిట్టుబాటు ధర దక్కేలా కృషి చేస్తున్నారని సుబ్బారెడ్డి తెలిపారు. "కాలుకు బలపం కట్టుకుని ముఖ్యమంత్రి వద్దకు వెళ్లి రైతులకు న్యాయం చేయించిన నేతను దేవుడిగా భావిస్తున్నాం. అలాంటి నాయకుడిపై తప్పుడు రాతలు రాయొద్దు" అని అన్నారు. ఏరైతుల మధ్య భిన్నాభిప్రాయాలు కలిగించే ప్రయత్నాలు మానుకోవాలని, నిజాలను నిజాయితీగా సహకరించాల్సిందిగా మీడియాను కోరారు. రాజకీయ అజెండాలు కాకుండా రైతు సంక్షేమం కోసం పనిచేసే నాయకులను ప్రోత్సహించాలన్నారు."రైతు సమస్యలపై నిజం చెబితేనే న్యాయం జరుగుతుంది. అసత్య ప్రచారాలు రైతులను మరింత అయోమయానికి గురిచేస్తాయి అని రైతు గుదిబండి సుబ్బారెడ్డి అన్నారు.





## దెందులూరు మండలంలో సీతంపేట రైతులకు

# తీరిన సాగునీటి కష్టాలు

**దెందులూరు జులై 17 నవభూమి:** దెందులూరు మండలంలో సీతంపేట రైతులకు తీరిన సాగునీటి కష్టాలు – దెందులూరు గ్రామం వద్ద రూ. 77 లక్షల రూపాయల నిధులు వెచ్చించి సీతంపేట కాలువకు నిర్మించిన సైఫన్ మరియు స్లూయిజ్లను దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రారంభించారు.గోదావరి జలాలకు పసుపు కుంకుమ సమర్పించి జలహారతి అందించి నీటిని విడుదల చేసిన దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ "రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయంగా పాలన కొనసాగిస్తున్నామని, గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వంలో కనీసం కాలువలు, స్లూయిజ్లా మరమ్మత్తులు చేపట్టకపోవడంతో పాటు కనీసం ధాన్యం కొనుగోలు డబ్బులు కూడా ఇవ్వకపోవడం వంటి అనేక వైఫల్యాల వల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని వేగవంతం చేయటంతో పాటు గ్రామాల్లోని రైతులకు కూడా సాగు నీరు అందించడంలో ఉన్న సమస్యలను అధిగమించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామని తెలిపారు. అందులో భాగంగానే టైలెండ్ లో ఉన్న సీతంపేట గ్రామానికి అటు పోలవరం రైట్ మెన్ కెనాల్ నుంచి కొప్పుల వారి గూడెం అవుట్ లెట్ ద్వారా గోదావరి జలాలను అందించడంతోపాటు కృష్ణా జలాలు సైతం విడుదల చేసే విధంగా సైఫన్ను నిర్మించి తద్వారా స్లోయిజ్ ద్వారా నీటి విడుదల చేసే విధంగా చర్యలు చేపట్టామని, ఇందుకు సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారికి దెందులూరు నియోజకవర్గ రైతులు తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గారు తెలిపారుఈ కార్యక్రమంలో సాగునీటి వినగదారుల సంఘం అధ్యక్షులు పర్వతనేని రంగారావు, దెందులూరు సొసైటీ బ్యాంక్ అధ్యక్షులు గారపాటి కొండయ్య చౌదరి, సంపంగి వేణుగోపాల తిలక్, ఇప్పిలి వెంకటేశ్వరరావు, పెను





బోయిన మహేష్ యాదవ్,తోట ఏసమ్మ, నియోజక వర్గకూటమి నాయకులు నీటి సంఘాల అధ్యక్షులు, జల వనరుల శాఖ అధికారులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా ఆధార్ నమోదు

**అనంతపురం,జులై 17 నవభూమి** జిల్లా వ్యాప్తంగా ఆధార్ నమోదుప్రక్రియనుపకడ్బందీగా చేపట్టాలనిఆధార్ నమోదు ప్రక్రియలో అక్రమాలకు పాల్పడినట్లు రుజువైతే అందుకు బాధ్యులైన వారిపై క్రిమినల్ కేసులు తప్పవని జిల్లా రెవెన్యూ అధికారి కలెక్టర్ మలోలా హెచ్చరించారు. గురువారం ఉదయం కలెక్టరేట్ లో నిర్వహించిన జిల్లా స్థాయి ఆధార్ పర్యవేక్షణ కమిటీ సమావేశంలో ఆధార్ నమోదు ప్రక్రియపై సమీక్షించారు. అనంతరం మాట్లాడుతూ జిల్లా ఆధార్ పర్యవేక్షణ అధికారులు సమన్వయంతో మీ- సేవ , నెట్ కేంద్రాలను తప్పనిసరిగా తనిఖీ చేయాలని అలాగే ఐదేళ్లలోపు పిల్లలకు ఆధార్ నమోదు చేసే విధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలో మాండేటరీ బయోమెట్రిక్ 8,2002 దాకా ఐదు సంవత్సరాల వయసు నుంచి 17 సంవత్సరాల వయసు వరకు తప్పనిసరి బయోమెట్రిక్ అప్డేట్ చేయించాలని పేర్కొన్నారు. ఆధార్ నమోదుకుసంబంధించి రాష్ట్రస్థాయిలో మన జిల్లా2 స్థానంలో ఉందని, 5.56. శాతం మాత్రమే పెండింగ్ ఉన్నట్లు వెల్లడించారు. సెప్టెంబర్ నెలాఖరు వరకు ఆధార్ నమోదు 100% పూర్తి కావాలని ఈ ప్రక్రియలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ముఖ్యంగా జనన ధ్రువీకరణ పత్రాలు జారీ చేసినప్పుడు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.జిల్లావ్యాప్తంగా 229 ఆధార్ కేంద్రాలు ఉన్నట్లు తెలిపారు. అందులో72 గ్రామ మరియువార్డుసచివాలయాలు, ఈ సేవ కేంద్రాలు,16,పోస్ట్ ఆఫీసులు9,.బిఎస్ఎల్ ఎన్ ఆఫీసులు 6 ,బ్యాంకులు 21 దాకా ఉన్నట్లు తెలిపారు. వైద్య కుటుంబ సంక్షేమ శాఖ కార్యాలయాల ద్వారా ఆధార్ నమోదు బయోమెట్రిక్ అప్డేట్ ప్రక్రియ చేపడుతున్నట్లు వివరించారు. జిల్లాలో 0–5 సంవత్సరాల పిల్లల జనాభా దాదాపు22,5335ఉండగా, ఈ ఏడాది జూన్ 30 తేదీ నాటికి 1, 75213 మందికి ఆధార్ కార్డులు జారీ చేసినట్లు తెలిపారు. ప్రతి పౌరుడికి ఆధార్ కార్డు తప్పనిసరి అని అన్నారు. ముఖ్యంగా సంక్షేమ పథకాల లబ్ధిదారులకు ఆధార్ అనుసంధానంగా ఉంటుందని వెల్లడించారు. ఇందులో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విద్య, వైద్య ఐసిడిఎస్ ,గ్రామ, వార్డు సచివాలయ అధికారులు సమన్వయంతో ఆధార్ ప్రక్రియ నమోదు పూర్తి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా ఆధార్ పర్యవేక్షణ అధికారి నారపరెడ్డి, డిపిఓ ఏ.వో. నాగరాజు వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.


డిఆర్ఓ మలోలా

## సాయి కాలేజిలో కొలువుల కోలాహలం..

# ఉద్యోగాల ఉల్లాసం

◆ నిరుద్యోగుల సవ్వడి ◆ ఉత్కంఠ..ఊగిసలాట ◆ ప్రతిభల పరంపర

మేసా దేవిడ్, రీజినల్ కో ఆర్డినేటర్

**ఆదోని,జూలై17(నవభూమి ప్రతినిధి):** ఆదోని సాయి డిగ్రీ కళాశాల గురువారం నిరుద్యోగుల రాకతో కిటకిటలాడిరది. ఉద్యోగాల ఊసులు వినిపించాయి. సాయి కాలేజిలో భారీ జాబ్ మేళ నిర్వహించబోతున్నట్టు సమాచారం అందుకున్న నిరుద్యోగులు వందల్లో తరలివచ్చారు. పదో తరగతి నుంచి డిగ్రీ, పీజీ చదువుకున్న వారంతా తరలివచ్చారు. నోటీసు బోర్డు మీద ప్రదర్శించిన కంపెనీల వివరాలు, ఆ కంపెనీలు ఇచ్చే వేతనాల ప్యాకేజీలను చూసుకోవడంలో తలమునకలయ్యారు. మరో చోట వివాహితుల చంకలో బిడ్డ.. చేతిలో బయోడేటా కాగితం ముక్క.. అండగా భర్త! మరో చోట తండ్రి చాటు ఆడ బిడ్డలు.. ఒక చేత్తో తమ నాన్నల చెయ్యి పట్టుకొని.. మరో చేత్తో బయోడేటా పట్టుకుని మరీ నడిచి వచ్చారు ఈ కొలువుల జాతరకు! కొందరిలో ఉత్కంఠ.. మరి కొందరిలో ఉద్యోగం వస్తుందో రాదో నన్న ఊగిసలాట! ఇలా ఎన్నో..ఎన్నెన్నో సన్నివేశాలు సాయి కాలేజీలో సాక్షాత్కరించాయి. నిరుద్యోగ భారతం అంటే ఇదే కాబోలు అనిపించింది. మరో వైపు ముందు 11 కంపెనీలు అనుకున్నా 13 కంపెనీలు ఈ భారీ జాబ్ మేళాలో పాల్గన్నాయి. ఈ సందర్భంగాఏర్పాటు చేసిన సమావేశంలో గౌరవ అతిథిగా పాల్గన్న సాయి కళాశాల ప్రిన్సిపాల్ వి.జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చొరవతో నైపుణ్యాభివృద్ధి మరియు శిక్షణ శాఖ ఆధ్వర్యంలో భారీ జాబ్‌మేళాను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ జాబ్ మేళాకు విశేష స్పందన లభించడం వర్ణనాతీతం అన్నారు. ఉద్యోగం వస్తుందా..రాదా అనే మీమాంసలో కొట్టుమిట్టాడుకుండా ప్రయత్నించడం అన్నది మొదటి కర్తవ్యం అని ప్రిన్సిపాల్ వి.జనార్ధన్ రెడ్డి నిరుద్యోగుల భుజం తట్టారు. అడ్మినిస్ట్రేటివ్‌ఆఫీసర్ కరణం శివప్రసాద్ మాట్లాడుతూ వచ్చిన నిరుద్యోగులందరికీ సకల ఏర్పాట్లను చేశామని, ప్రతి కంపెనీకి ప్రత్యేకంగా ఒక్కో గదిని కేటాయించామని, పూర్తి సమాచారం నోటీసు బోర్డు మీద ప్రదర్శించామని, పరిశీలించుకోవాలన్నారు. ఒక్కరు ఒక్క ఉద్యోగానికే .. ఒక కంపెనీకే దరఖాస్తు చేసుకోవాలన్న నియమం ఏది లేదని సాయి కాలేజ్ ఏ.ఓ. కరణం శివప్రసాద్ తెలిపారు. కాగా ఈ జాబ్ మేళాలో 13 కంపెనీల ప్రతినిధులు పాల్గన్నారు. ఉద్యోగాల కోసం వచ్చిన వారికి ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ మేళాలో ఉద్యోగాల కోసం దాదాపు 400 మంది నిరుద్యోగులు రాగా,వారిలో ప్రతిభ కనబర్చిన 170 మందిని ఉద్యోగాలకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ఎల్.ఆనంద్ రాజ్‌కుమార్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ సాయితేజ, నైపుణ్యాభివృద్ధి మరియు శిక్షణ శాఖ సిబ్బందితో పాటు సాయి కళాశాల సిబ్బంది కూడా











# శ్రీ గంగానమ్మ తల్లి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై మెండుగా ఉండాలి






**దెందులూరు జులై 17 నవభూమి:** శ్రీ గంగానమ్మ తల్లి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై మెండు గా ఉండాలని పెదవేగి మండలం లక్ష్మీపురం గ్రామ సర్పంచ్ మేక కనకరాజు అన్నారు. గురువారం గ్రామ దేవత అయినటువంటి శ్రీ గంగానమ్మ తల్లికి గ్రామస్తులు సారే సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని శ్రీ గంగానమ్మ తల్లికి గ్రామస్తులు అందరూ ఈరోజు సారే ను సమర్పించడం జరిగిందని అన్నారు. ముందుగా మహిళలు గ్రామంలో డప్పు వాయిద్యాలతో భారీ ఊరేగింపు నిర్వహించి అనంతరం అమ్మవారికి సారే, పసుపు ,కుంకుమ, ఫలహారాలను సమర్పించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ



**అనంతపురం, జులై 17 నవభూమి** అనంతపురం నగరంలోని ఎంపీ కార్యాలయంలో గురువారం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ చేతుల మీదుగా జిల్లాలోని వివిధ గ్రామాలు, మండలాల్లో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు సకల వనజ, జోగి జయమ్మ, ఎన్.మహమ్మద్ గౌస్, తలారి మణికంత, కీర్తిశేషులు బేధడాలా నారాయణ రెడ్డి (బి.శ్రీరామ్ రెడ్డి) మరియు ఎక్కలూరి మమతకి ముఖ్యమంత్రి సహాయనిధి కింద 10,06,316 రూపాయలకు సంబంధించిన చెక్కలను ఎంపీ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఆరోగ్యం బాగోలేక, అనేక రకాలుగా మానసికంగా, ఆర్థికపరంగా ఇబ్బంది పడుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద సహాయం అందిస్తానని చెప్పి, ఈరోజు క్యాంప్ కార్యాలయంలో చెక్కులను అందజేశామని తెలిపారు. మాకు మరియు మా కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకున్న ప్రభుత్వానికి, పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణకి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# నియోజకవర్గంలో సబ్ స్టేషన్లు, ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేయండి





**అనంతపురం జూలై 17 నవభూమి** అనంతపురం అర్బన్ నియోజక వర్గంలో విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని విద్యుత్ శాఖ సీఎండీని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు.తిరుపతిలోని సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ ఏపీ కార్యాలయంలో సీఎండీ సంతోషరావును ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కలిశారు. నగరంలో కొన్ని చోట్ల అదనంగా సబ్ స్టేషన్లను నిర్మించాల్సి ఉందన్నారు. ఇప్పటికే స్థల సేకరణ కూడా చేస్తున్నామని త్వరితగతిన వాటిని పూర్తి చేయాలన్నారు. అలాగే నూతన ట్రాన్స్ ఫార్మర్లు కూడా రూరల్ పరిధిలో ఎక్కువగా అవసరం ఉందన్నారు. వాటిని కూడా మంజూరు చేయాలని కోరారు. కొన్ని చోట్ల విద్యుత్ లైన్లు ప్రజలకు ఇబ్బందికరంగా ఉందని వాటిని పూర్తిగా మార్చాల్సి ఉందన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కోరారు. దీనిపై సీఎండీ సంతోషరావు సానుకూలంగా స్పందించారు. అనంతపురం జిల్లా ఎస్ఈతో మాట్లాడి వెంటనే సమస్యలన్నింటిని పరిష్కరిస్తామన్నారు.

## పుల్లలచెరువు మండలపరిధిలో

# ఎల్‌పిఎం సమస్యకు పరిష్కారం

## యంఆర్ఓ వెంకటేశ్వరరావు



**పుల్లలచెరువు** జాయింట్ యల్ . పి.యం. సర్వే నంబర్ ఉన్న రైతులు త్వరగా మీ భూమి సమస్యను పరిష్కారం చేసుకోవాలి. రీ సర్వే జరిగిన గ్రామాల్లో జాయింట్ ఎల్ పి యం. నమోదయి ఉన్నాయి జాయింట్ ఎల్ పి ఎం. సర్వే నంబర్లు వల్ల రైతులకు తల్లికి వందనం .అన్నదాత సుఖీభవ లాంటి ప్రభుత్వ పథకాలకు అంతరాయం కలగవచ్చు కనుక మీ గ్రామ సచివాలయంలో మీ భూమి సర్వే చేయుటకు చలానా తీసుకోవాలి. అనంతరం విఆర్ఓ. మరియు సర్వేర్ కు అర్జీ రూపంలో అందించి త్వరగా మీ భూమి సమస్యను పరిష్కరించుకోగలరని పుల్ల చెరువు మండల తాసిల్దార్ వెంకటేశ్వరరావు ప్రకటనలో తెలిపారు

# మార్కాపురంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం



**మార్కాపురం, జూలై 17 (నవభూమి)** కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా మార్కాపురంలో నిర్వహించిన పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకోబడ్డాయి. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మార్కాపురం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ షేక్ సైదా పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ నెలాఖరులోపు మండల మరియు పట్టణ కమిటీలను పూర్తి చేయాలని నిర్ణయించామని ఆయన పేర్కొన్నారు. "పార్టీలో యువతకు ప్రాధాన్యత ఇవ్వాలి. నూతన ఉత్సాహంతో యువ రక్తాన్ని పార్టీలోకి తీసుకురావడం అవసరం" అని షేక్ సైదా అన్నారు. ప్రజా సమస్యలపై కాంగ్రెస్ పార్టీ ఉద్యమానికి సిద్ధమవుతున్నదని, త్వరలోనే మార్కాపురంలో ఉద్యమాలు చేపట్టనున్నట్టు ఆయన తెలిపారు. పట్టణంలో నెలకొన్న రోడ్లు, డ్రైనేజీ సమస్యలు, మంచినీటి కొరత, చెరువుగట్టు పై రహదారి వెడల్పు, అలాగే నిలిచిపోయిన షాదీ ఖానా నిర్మాణాన్ని వెంటనే పూర్తిచేయాలన్న డిమాండ్లపై పార్టీ ఉద్యమానికి శ్రీకారం చుడనుందని అన్నారు. ఈ సమావేశంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇమ్రాన్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు షేక్ రెహనాబాను, జిల్లా మైనార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్దుల్ షంషీర్, ప్రధాన కార్యదర్శి షేక్ మహబూబ్ వలి, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని, తర్లపాడు మండల అధ్యక్షులు షేక్ హుస్సేన్, మైనార్టీ నాయకులు షేక్ ముజీబ్, కొండయ్య, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

# సాక్షి తప్పుడు కథనాలపై రైతుల ఆగ్రహం

**పర్చూరులో సాక్షి పత్రిక ప్రతులు దహనం**

**తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్**

**పర్చూరు పోలీస్ స్టేషన్లో రైతుల ఫిర్యాదు**








**పర్చూరు, జూలై 17 (నవభూమి)** పర్చూరు నియోజకవర్గంలో పొగాకు రైతులు సాక్షి దినపత్రికపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బర్లీ పొగాకు విక్రయాలపై తప్పుడు కథనాలు ప్రచురించిందంటూ రైతులు నిరసన తెలిపారు. నూతలపాడు గ్రామానికి చెందిన ఓ రైతు పాడైన పొగాకును ఎరువుగా ఉపయోగించేందుకు పొలంలో తొక్కించగా, దీనిని "రైతులపై పగ" శీర్షికతో సాక్షిలో ప్రచురించినట్లు పేర్కొన్నారు. ఈ కథనం రైతుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా ఉందని మండిపడ్డ రైతులు, పర్చూరు బొమ్మలకూడలిలో సాక్షి పత్రిక ప్రతులను దహనం చేశారు. అనంతరం పర్చూరు ఎస్సై జీ.వి చౌదరికి రైతులు ఫిర్యాదు చేశారు, తప్పుడు వార్తలు ప్రచురించిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పలువురు రైతులు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మార్క్‌ఫెడ్ ద్వారా బర్లీ పొగాకు కొనుగోళ్లు జరుగుతున్నాయని, ఎంపీ, ఏలూరి సాంబశివరావు చొరవతో ప్రభుత్వం స్పందించిందని తెలిపారు. కంపెనీలు కొనుగోలు చేయకపోవడంతో కష్టపడుతున్న రైతులను ప్రభుత్వం ఆదుకుంటోందని అన్నారు. రాజకీయ కుట్రల్లో భాగంగా తప్పుడు కథనాలు ప్రచురించడం సరైంది కాదని, రైతుల మనోధైర్యాన్ని నిలబెట్టాలని వారు స్పష్టం చేశారు. రైతు సుబ్బారెడ్డి మాట్లాడుతూ"తానుపండించిన పొగాకును నిల్వ ఉంచాను. పాడైన పొగాకును ఎరువుగా వాడుతున్న దృశ్యాలను తరచుగా చూపించి తప్పుగా వార్త రాశారు" అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పలువురు పొగాకు రైతులు పాల్గొన్నారు.

# విరబూసిన 45 బ్రహ్మ కమలాలు



**మాడుగుల జులై 18 నవభూమి** : మండల కేంద్రం మాడుగుల లో స్థానిక మసీదు వీధిలో చెరుకూరి ఉష టీచర్ ఇంట్లో గురువారం ఒకేసారి 45 బ్రహ్మ కమలాలు విరబూసాయి. ఏడాదికి ఒకసారి నాలుగైదు రోజులు వికసించే ఈ బ్రహ్మ కమలాలను చూసేందుకు స్థానికులు ఇష్టపడతారు. సాధారణంగా ఏడాదికి ఒకసారి వికసించే ఈ బ్రహ్మ కమలాలు రాత్రి సమయం లో ఒక్కొకటి గా వికసిస్తాయి. వీటి నుంచి వచ్చే సువాసన చుట్టూ ప్రక్కల వీధులను పరిమళ పరవసంగా మార్చేస్తాయి. ఈ అరుదైన పుష్పాలను వీక్షించేందుకు చుట్టూ ప్రక్కల వారు టీచర్ ఇంటికి బారులు తీరారు.

# 18వ వార్డులో సుపరిపాలనలో తొలి అడుగు

**పాల్గొన్న ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు**

**బాపట్ల - నవభూమి** : కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో బాపట్ల పట్టణంలోని 18వ వార్డులో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొని ఇంటింటికీ వెళ్లి గత ఏడాది కాలంలో నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి,పెట్టుబడులు, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకుని, ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, కరపత్రాలను ప్రజలకు అందించారు. ప్రతి కుటుంబాన్ని కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకొని,వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని నాయకులకు, అధికారులకు సూచించారు. అభివృద్ధిని ప్రతి ఇంటికి చేరవేయాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి తాత జయప్రకాష్ నారాయణ, బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు,వార్డు ప్రెసిడెంట్ చేజర్ల సతీష్, యూనిట్ ఇన్ ఛార్జ్ బూర్లె రామ సుబ్బారావు , గిరిజా రాణి, కూచిపూడి శ్యాంసుందర్ బూత్ ఇన్ ఛార్జ్, వార్డు కమిటీ నాయకులు,తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## దేశవ్యాప్తంగా 5వేల కోట్లతో పోస్టల్ ఐటి వ్యవస్థను పునరుద్ధరించి

# ఆధునిక సాంకేతికను అందజేశాం

◆ **మంత్రి పెమ్మ స్వామి చంద్రశేఖర్**

**అమలాపురం. జూలై 18(నవభూమి ప్రతినిధి)** అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు మండలం కేంద్రమైన రాజోలులో స్థానిక మెయిన్ పోస్ట్ ఆఫీస కార్యాలయాన్ని గురువారం కేంద్ర కమ్యూనికేషన్ గ్రామీణ అభివృద్ధి శాఖల సహాయ మంత్రి చంద్రశేఖర్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 5 వేల కోట్లతో దేశవ్యాప్తంగా పోస్టల్ ఐటి వ్యవస్థను పునరుద్ధరించి ప్రతి పోస్ట్ ఆఫీస్ కి ఆధునిక సాంకేతిక అతను అందజేశామన్నారు ఇప్పుడు సేవింగ్స్ బ్యాంకు పేమెంట్స్ బ్యాంకుగా పోస్ట్ ఆఫీస్ లో పనిచేస్తున్నాయని 24 నుంచి 48 గంటల్లో పార్సల్స్ డెలివరీ చేస్తున్నట్లు తెలిపారు దేశ సగటులో రెండింతలు వృద్ధి దిశగా ఏపీ పోస్ట్ ఆఫీసులు పనిచేస్తున్నాయన్నారు మొబైల్ ఏటీఎం రూపంగా పోస్టల్ ఉద్యోగి పని చేస్తున్నారన్నారు తల్లికి వందనం పథకం ద్వారా లబ్ధిదారులకు 1. 500 కోట్లు. పోస్టల్ షేక్ ద్వారా పంపిణీ చేయడం జరిగిందన్నారు పూర్వకాలంలో పోస్ట్ ఆఫీస్ అంటే కేవలం లేఖలు పంపించే స్థలం మాత్రమే అనిపించదని కానీ ఈ రోజుల్లో సేవింగ్స్ బ్యాంకు పేమెంట్స్ బ్యాంకు పార్సల్ డెలివరీ కేంద్రంగా మారిందన్నారు ప్రతి గ్రామంలో పోస్ట్ ఆఫీస్ ద్వారా అందుబాటులో లేని సేవలు ఏమీ ఉండవు ప్రజలు జీవనంలో పోస్ట్ ఆఫీసులు ఎంతో ప్రాధాన్యత ను సంతరించుకున్నాయని ప్రస్తుత కాలంలో వీటి ప్రాముఖ్యత ఎంతో పెరిగింది అన్నారు ఆంధ్రప్రదేశ్లో పోస్టల్ శాఖ సాధించిన 14 శాతం వృద్ధి దేశ సగటు ఏడు శాతం తో పోల్చుకుంటే చాలా అద్భుత మనీ అందరికీ మొబైల్ ఫోన్లు బయోమెట్రిక్ డివై జులు ధర్మల్ ప్రింటర్లు ను అందజేసి ప్రతి పోస్టల్ ఉద్యోగిని మొబైల్ ఎటిఎం గా మార్చే ప్రత్యేక కార్యక్రమాలు త్వరలో చేపట్టబోతున్నాం అన్నారు తల్లికి వందనం పథకం ద్వారా పంపిన పదివేల కోట్ల లో 15 వేల కోట్లు కు పైగా గ్రామాల్లో పోస్ట్ ఆఫీస్ సేవల ద్వారా చేరాయి అన్నారు ఇంటి వద్ద ఈ సేవలో అందించడంతో ప్రజలకు అనుకూలంగా వీటి సేవలు మారాయి అన్నారు ఇటీవల 300 చదరపు అడుగులలో నిర్మించిన కొత్త పోస్ట్ ఆఫీస్ లు ప్రైవేట్ సర్వీస్ కేంద్రాల కంటి మెరుగ్గా ఉంటాయని ఖర్చులు ఎక్కువైనా కేంద్ర ప్రభుత్వం వాటికి మద్దతు ఇస్తుందన్నారు అలాగే స్థానిక పార్లమెంటు సభ్యులు హరీష్ మాధురి సూచించిన ప్రతి సమస్యను పరిశీలిస్తూ ఫాలోఅప్ చేస్తున్నానని ఆయన కేంద్రంలో ఉన్నప్పటికీ ఆయన ప్రారంభోత్సవం లో పాల్గొనటం చాలా ఆనందమని ఆయన ఇచ్చిన ప్రతి సమస్య ను పరిగణలోకి తీసుకుంటానని ఆయన భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో. జాయింట్ కలెక్టర్ టీ నిశాంతి అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్ .సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి .. రోజులు ఎమ్మెల్యే దేవర ప్రసాద్ అమలాపురం శాసనసభ్యులు ఐతాబత్తుల ఆనందరావు . మండల సభ్యులు . బొమ్మి ఇజ్రాయిల్ .కుడిపూడి సూర్యనారాయణ రావు. పోస్టల్ సూపరిండెంట్ ఆర్ నవీన్ కుమార్. పోస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు






## పిల్లలు .....

# కిరణ జన్య సంయోగ క్రియ అంటే ఏమిటి?

◆ **ప్రభుత్వ ప్రాథమిక విద్యార్థులకు పాఠాలు బోధించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**

◆ **మిట్టపల్లి ప్రభుత్వ హైస్కూల్లో ఎమ్మెల్యే పల్లె సింధూరకు నీరాజనం**






**అనంతపురం జూలై 17 నవభూమి బ్యూరో** పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పాఠాలు బోధించారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఓడి చెరువు మండలం మిట్టపల్లి పంచాయతీలో ఇంటింటి కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వణుకువారిపల్లి లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను గురువారం విజిట్ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గణితం లో స్థాన విలువలు ,సైన్సులో కిరణజన్య సంయోగ క్రియ అనగా మొక్కలు సూర్యకాంతి సమక్షంలో వాతావరణం లోని కార్బన్ డయాక్సైడ్ ని వినియోగించుకొని పిండిపదార్థాలను తయారుచేసే జీవ రసాయనిక చర్య అన్నారు. ఈ జీవరసాయన ప్రక్రియలో మొక్కలు సూర్యకాంతి శక్తిని వినియోగించుకొని కార్బన్ డయాక్సైడ్, నీటిని ఆక్సిజన్, పిండి పదార్థాలుగా మారుస్తాయన్నారు. మొక్కల పత్రముల కణములలో గల హరితరేణువు (క్లోరోప్లాస్టు) అనే కణాంగం లో జరుగును అని హరితరేణువులో ఉండే పత్రహరితం అనే వర్ణద్రవ్యం కాంతిని గ్రహించడానికి ఉపయోగపడుతుందనీ అనే పాఠ్యాంశాలను విద్యార్థులకు బోధించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధించాలని అక్కడున్న ప్రభుత్వ ఉపాధ్యాయులను కోరారు. పిల్లల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసే విధంగా ఉపాధ్యాయులు వినూత్నమైన రీతిలో విద్యాబోధన చేయాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం మిట్టపల్లి ఉన్నత పాఠశాలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సందర్శించారు. అక్కడ విద్యార్థులు ఎమ్మెల్యేకి పూల వర్షం కురిపిస్తూ ఎంతో ఆప్యాయంగా ఘన స్వాగతం పలికారు. పాఠశాలలోని హెచ్ఎం కార్యాలయానికి వెళ్లి పనిచేసే ఉపాధ్యాయులతో పాఠశాలలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే పల్లె సింధూర ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం చేసే విద్యార్థులకు సౌకర్యవంతంగా డైనింగ్ హాల్ ను ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయ సిబ్బంది ఎమ్మెల్యేను ప్రత్యేకంగా కోరారు. విద్యార్థుల సమస్య పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. పాఠశాల హెచ్ఎం రామాంజనేయులు ఇతర ప్రభుత్వ ఉపాధ్యాయులు ఉపాధ్యాయినీలు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఆక్వా ఉత్పత్తుల సాగు పెంచడానికి


# అవసరమైన భూమిని గుర్తించాలి

**జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి**



**బాపట్ల - నవభూమి :** బాపట్ల జిల్లాలో స్థిరమైన ఆక్వాకల్చర్ ను ప్రోత్సహించడానికి విస్తీర్ణం పెంచడానికి జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి ఆమోదం తెలిపారు. గురువారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆయన జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. బాపట్ల జిల్లాలో ఆక్వా ఉత్పత్తుల సాగు పెంచడానికి అవసరమైన భూమిని గుర్తించాలని జిల్లా కలెక్టర్ మత్స్యశాఖ అధికారులకు సూచించారు. జిల్లాలో ప్రస్తుతం 17603.80 ఎకరాల విస్తీర్ణంలో ఆక్వా కల్చర్ సాగు జరుగుతుందని మత్య శాఖ అధికారులు కలెక్టర్ కు వివరించారు. జిల్లాలో ప్రస్తుతం ఆక్వా జోన్ కానీ ప్రాంతాల కింద వర్గీకరించబడిన కొన్ని అర్హత కలిగిన ఆక్వా కల్చర్ ప్రాంతాలను పునః సర్వే నిర్వహించడానికి ప్రభుత్వం సూచనలు మార్గదర్శకాలు జారీ చేసిందని,ప్రభుత్వ సూచనల మేరకు జిల్లాలో ఆక్వా కల్చర్ విస్తీర్ణం కు పునః సర్వే నిర్వహించడం జరిగిందని మత్స్య శాఖ అధికారులు కలెక్టర్ కు వివరించారు. మత్స్యశాఖ అధికారులు నిర్వహించిన సర్వే వివరాల పై జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. ప్రస్తుతం జిల్లాలో 3067.16 ఎకరాలలో ఆక్వా కల్చర్ విస్తరింప చేయడానికి అనుకూలంగా ఉందని, అదేవిధంగా భవిష్యత్తు తరాలలో ఆక్వాకల్చర్ ను విస్తరింప చేయడానికి 3361.14 ఎకరాల భూమి అణువుగా ఉందని మత్యశాఖ అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఆక్వాకల్చర్ విస్తీర్ణతకు అనువైన భూమి విషయమై జిల్లా కలెక్టర్ మత్స్యశాఖ అధికారులను, ఆయా మండల తహసిల్దార్ లను ఆరా తీశారు. ఆక్వాకల్చర్ సాగుకు అనువైన భూమి పూర్తిగా రైతు వారి పట్టా భూమిగా గుర్తించినట్లు వారు జిల్లా కలెక్టర్ వివరించారు. ఆక్వా జొనేషన్ వలన సారవంతమైన వ్యవసాయ భూములను అనధికారికంగా ఆక్వా కల్చర్ గా మార్చడానికి నియంత్రించడం , నిషేధించడం జరుగుతుందని, స్థిరమైన ఆక్వాకల్చర్ ను ప్రోత్సహించడం జరుగుతుందని అధికారులు కలెక్టర్ వివరించారు. లోతట్టు గ్రామాలు, నీరు నిలిచిపోయే అవకాశం ఉన్న ప్రాంతాలు , వ్యవసాయపరంగా ఉత్పాదకత లేని నేలలు వంటి అనుకూలమైన ప్రాంతాల్లో ఆక్వా కల్చర్ చేపట్టడం జరుగుతుందని అధికారులు కలెక్టర్ వివరించారు. ఆక్వా జోన్లో రవాణా సౌకర్యం, విద్యుత్ సరఫరా, అప్రోచ్ రోడ్లు , డ్రైనేజీ సౌకర్యం వంటి మౌలిక సదుపాయాలు అభివృద్ధి చెందుతాయని వారు జిల్లా కలెక్టర్ వివరించారు. జిల్లాలో ఆక్వాకల్చర్ సాగు విస్తరింప చేస్తే ఉత్పత్తులు అధికమవుతాయని విదేశీ మారకద్రవ్యం పెరుగుతుందని, తద్వారా జిల్లా యొక్క జీడీపీ రేటు పెరుగుతుందని, రైతులకు జీవనోపాధి అవకాశాలు మెరుగుపడతాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆక్వా జోన్ విస్తీర్ణతకు సంబంధించి జిల్లా స్థాయి కమిటీ సభ్యులు తయారుచేసిన ప్రతిపాదనలను జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి ఆమోదించారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ సంయుక్త సంచాలకులు శ్రీనివాస్ నాయక్, ఉప సంచాలకులు గాలి దేముడు, చీరాల సహాయ సంచాలకులు కృష్ణ కిషోర్, నిజాంపట్నం సహాయ సంచాలకులు సైదా నాయక్, ఎఫ్డిఓ కిషోర్ రెడ్డి, ఆక్వా రైతులు, సాంకేతికలు వీక్షణ సమావేశం ద్వారా జిల్లా స్థాయి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 21వ తేదీన కోసిగి మండల సర్వసభ్య సమావేశం



**కోసిగి.జులై17 (నవభూమి)** కోసిగి మండలం సర్వ సభ్య సమావేశం ఈ నెల 21 వతేదీన సోమవారం నాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ని సమావేశ భవనంలో ఉదయం 11 గంటలకు మండల అధ్యక్షుడు లవకుశ ఈ రన్న అధ్యక్షత న నిర్వహించ బడునని ఎంపిడిఓ ఈ శ్వరయ్య స్వామి తెలిపారు. ఈ సమావేశానికి గౌరవ జెడ్పిటిసి సభ్యులు, ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు, అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని కోరారు. ఇందులో పలు శాఖ లకు సంబంధించి ప్రోగ్రెస్ పై చర్చించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అన్ని శాఖల అధికారులు ప్రోగ్రెస్ రిపోర్టు ను ఈ నెల 19 తేదీలోపు ఎంపిడిఓ కార్యాలయంలో అందజేయాలని ఈ శ్వరయ్య స్వామి కోరారు.

# దెందులూరు సొసైటీ బ్యాంక్ అధ్యక్షులుగా గారపాటి కొండయ్య చౌదరి

**ప్రమాణ స్వీకారానికి హాజరైన పలువురు ప్రముఖులు**





**దెందులూరు జులై 17 నవభూమి :** దెందులూరు సహకార సంఘం బ్యాంకు సొసైటీ అధ్యక్షులుగా దెందులూరు గ్రామానికి చెందిన టిడిపి దెందులూరు నియోజకవర్గం క్లస్టర్ ఇన్చార్జిగా పనిచేస్తున్న గారపాటి కొండయ్య చౌదరి కుటుంబ సమేతంగా దెందులూరు లోని శ్రీకృష్ణ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి దెందులూరు సహకార సంఘం బ్యాగు అధ్యక్షులుగా డైరెక్టర్లు కత్తిరి వెంకటేశ్వరరావు, ముల్పూరి వెంకటరత్నంలతో కలిసి ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి సీనియర్ ప్రభుత్వ మాజీ న్యాయవాది వీరమాచినేని ప్రభాకర్, ప్రముఖ ప్రగతి విద్యా సంస్థ అధినేత మోటపర్తి రాజాబాబు, సంపంగి వేణుగోపాల తిలక్, ఇప్పిలి వెంకటేశ్వరరావు, కలపాల చంద్రశేఖర్ బుజ్జి, సీతంపేట బ్యాంక్ అధ్యక్షులు యలమర్తి శ్రీనివాసరావు, టిడిపి క్లస్టర్ ఇన్చార్జ్ పరసా వెంకటరావు, మైనార్టీ సెల్ నాయకులు షేక్ జహీర్ అహ్మద్, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొల్లిపర భాస్కరరావు, తిరిగి యువత నాయకుడు కొటకల గణేష్, సర్పంచ్ తోట ఏసమ్మ, ఏపీ యాదవ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పెనుబోయిన మహేష్ యాదవ్, వార్డు సభ్యులు బూర్ల బాలకృష్ణ యాదవ్ తదితరులు ఉన్నారు. ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రైతుల అభివృద్ధి సంక్షేమానికి చిత్తశుద్ధి తో పనిచేస్తానని దెందులూరు సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన గారపాటి కొండయ్య చౌదరి అన్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు గారపాటి కొండయ్య చౌదరికి బొకేను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు

# పారిశుద్ధ్యంలో బాపట్లకు అగ్రస్థానం

**రాష్ట్ర ముఖ్య కార్యదర్శి విజయానంద్**



**బాపట్ల - నవభూమి :** పారిశుద్ధ్య కార్యక్రమాలలో బాపట్ల జిల్లా రాష్ట్రవ్యాప్తంగా ముందు వరుసలో నిలిచిందని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి విజయానంద్ వెల్లడిరచారు. అన్ని జిల్లాల కలెక్టర్లతో అమరావతి నుంచి గురువారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. పారిశుద్ధ్యంపై ప్రణాళిక మరియు కార్యాచరణ నివేదికలో బాపట్ల 79 శాతం సాధించిందని ముఖ్య కార్యదర్శి తెలిపారు. జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి మాట్లాడుతూ ఇది బాపట్ల జిల్లా అధికార యంత్రాంగం,సిబ్బంది,ప్రజల సమష్టి కృషి ఫలితం అన్నారు. గ్రామస్థాయి నుంచి ప్రతి ఒక్కరి సహకారంతోనే ఈ స్థాయికి వచ్చాం అని తెలిపారు. అధికారులను కలెక్టర్ అభినందించారు. ఇప్పటి నుంచి పారిశుద్ధ్యంపై మరింత దృష్టి పెట్టాలని,ప్రజల్లో అవగాహన పెంచాలని,సాధించిన స్థాయిని నిలబెట్టుకుని,ఇంకో మెట్టు పైకి వెళ్లాలని సూచించారు. జిల్లాలో నూరు శాతం స్వచ్ఛ బాపట్ల జిల్లాగా తీర్చిదిద్దేందుకు అధికారులు పూర్తి స్థాయిలో పని చేయాలని కోరారు. జిల్లాలో తడి-పొడి చెత్తను వేరు చేయడం,చెత్త సేకరణ,మురుగు నీటి నిర్వహణ వంటి అంశాల్లో పురోగతి కనిపిస్తోందన్నారు. ఇక పూర్తి స్థాయిలో నూటికి నూరు శాతం స్వచ్ఛత వైపు అధికారులు అడుగులు వేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.



# మొదటి జనరల్ బాడి మీటింగ్ , నామినేటెడ్ పోస్టుల ప్రమాణ స్వీకార మహోత్సవం జయప్రదం చేయాలి

**బాపట్ల - నవభూమి :** రాష్ట్ర స్థాయి జనరల్ బాడి మీటింగ్ , నామినేటెడ్ పోస్టుల ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని జయప్రదం చేయాలి. రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు. ఈ నెల 20 వ తేదీన అనగా వచ్చే ఆదివారం అనంతపురం జిల్లా అనంతపురం పట్టణం లోని ఆర్ట్స్ కాలేజీ మైదానంలో ప్రతిష్టాత్మకంగా జరగబోవు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం యొక్క మొదటి జనరల్ బాడి మీటింగ్ , నామినేటెడ్ పోస్టుల ప్రమాణ స్వీకార మహోత్సవానికి జనరల్ బాడి సభ్యులతో పాటు మాజీ సైనికులందరూ తరలి రావాలి అని రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నామినేటెడ్ పోస్టుల ప్రమాణ స్వీకారం తో పాటు, మాజీ సైనికుల సంక్షేమం కోసం భవిష్యత్తు ప్రణాళికపై చర్చలు జరిపి, కార్యాచరణ ప్రకటన ఉంటుంది అని తెలియ జేశారు. మాజీ సైనికుల కు ల్యాండ్ అలోట్ మెంట్ విషయమై రిటైర్మెంట్ తర్వాత మూడు సంవత్సరాల లోపులోనే అప్లై చేసుకునే విధానానికి స్వస్తి పలకాలని, మాజీ సైనికుడు తన జీవిత కాలంలో ఎప్పుడైనా ల్యాండ్ కోసం అప్లై చేసుకోవటానికి వెసులుబాటు కల్పించాలి అని రాష్ట్ర కమిటి, ప్రభుత్వ పెద్దలు అయినటువంటి ముఖ్యమంత్రి కి, ప్రిన్సిపల్ సెక్రెటరీ కి సైనిక్ వెల్ఫేర్ డైరెక్టర్ కి పంపిన లెటర్ కు మద్దతుగా ప్రతి అసోసియేషన్ నుండి లెటర్ లు రాష్ట్ర కమిటీకి అందించాలి అని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర స్థాయి సమావేశం కొరకు పగడ్బందిగా ఏర్పాట్లు చేస్తున్న అనంతపురం జిల్లా మాజీ సైనిక అసోసియేషన్ సభ్యులకు అందరూ సహకరించి, ఈ యొక్క కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి అని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సలహాదారులు సుంకర శేషగిరి రావు, సీనియర్ మాజీ సైనికులు తాడివాక రుక్మధర రావు , షేక్ కరిముల్లా లు పాల్గొన్నారు.



# లక్ష్మీపురం,గాలయగూడెం గ్రామాల్లో గంగానమ్మకు ఆషాడం సారె అందజేత



**దెందులూరు జులై 17 నవభూమి :** దెందులూరు నియోజకవర్గం లోని లక్ష్మీపురం గ్రామంలో గ్రామ సర్పంచ్ మేక కనకరాజు ఆధ్వర్యంలో గ్రామస్తులతో కలిసి గ్రామదేవత గంగానమ్మకు ఆషాడం సారేను అందజేశారు. గాలాయగూడెం లోని గ్రామదేవత శ్రీ గంగానమ్మకు గ్రామస్తులందరూ సంప్రదాయపద్ధంగా వేద పండితులతో బ్యాండు సన్నాయిలతో భారీ ఊరేగింపు నిర్వహించి రకరకాల పిండివంటలతో గాలాయగూడెం గ్రామ దేవత గంగానమ్మకు ఆషాడం సారే ను సమర్పించారు. గాలయగూడెం గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# టౌన్ హాల్ ది ఘన చరిత్ర

## ఆర్డీవో పి గ్లోరియా



**బాపట్ల - నవభూమి :** అనాదిగా ఎన్నో సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలకు బాపట్ల టౌన్ హాల్ పట్టుగొమ్మగా నిలిచిందని బాపట్ల ఆర్డీవో పి గ్లోరియా అన్నారు. టౌన్ హాల్ 120వ వార్షికోత్సవ కార్యక్రమం లో గురువారం ఆమె ముఖ్య అతిథి గ పాల్గొన్నారు. తెలుగు ప్రజల స్వరాష్ట్రవాంఛ కు టౌన్ హాల్ ముత్యాల పందిరి వేసిందన్నారు. ఎందరో జాతీయ నాయకుల ప్రసంగాలకు సాక్షిభూతంగా నిలిచిందన్నారు. ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టిందన్నారు. 1913 లో ప్రదమాంధ్ర మహా సభ ఇక్కడే జరిగిందన్నారు. ఇలా టౌన్ హాల్ ఆంధ్రోద్యమానికి పురుడు పోసిందన్నారు. భాషా ప్రయుక్త రాష్ట్ర వాదనకు బీజం వేసిందన్నారు. టౌన్ హాల్ కు 1905 జూలై 17న అప్పటి గుంటూరు జిల్లా కలెక్టర్ బ్రూడీ ప్రారంభోత్సవం చేశారన్నారు. చారిత్రక టౌన్ హాల్ 120వ వార్షికోత్సవ సందర్భంగా ఫోరమ్ ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో, అక్కడి తెలుగు తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి, నాటి టౌన్ హాల్ వ్యవస్థాపకులకు నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఫోరం కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబు, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ ఏ వి రమణారావు, రచయిత మల్లికార్జున, ఖాజీ పాలెం డిగ్రీ కళాశాల పూర్వ ప్రిన్సిపల్ కృష్ణంరాజు,అధ్యాపకులు డాక్టర్ అబ్దుల్ కలాం, రత్నేశ్వర రావు, మల్లేశ్వరి, సుశీలా వతి, వెంకట లక్ష్మమ్మ పద్మజ, విద్యార్థులు,న్యూస్ పేపర్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# యానాది కాలనీలో కుటుంబ సభ్యుల వివరాల సేకరణ



**పెద్దపంజాణి నవభూమి న్యూస్ జూలై 17** మండలంలోని కోగిలేరు సమీపంలో ఉన్న యానాది కాలనీలో ప్రభుత్వ ఆదేశాల మేరకు కుటుంబ సభ్యుల వివరాలను మండల స్థాయి అధికారులు, సచివాలయ అధికారులు సేకరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ హనుమంతు, ఎంపీడీవో బాలాజీ యానాది కాలనీలో జరుగుతున్న సర్వే పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యానాది కాలనీలో కుటుంబాల వారిగా నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి ఉన్నతాధికారులకు నివేదికలు పంపనన్నట్లు తెలిపారు. సర్వే సమయంలో యానాది కాలనీవాసులు అధికారులకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రమేష్ బాబు, ఈఓపిఆర్డీ శారదాదేవి, ఏపీఓ మురుగేష్, వెలుగు సిసి బాలు నాయక్, పవన్, వీఆర్వో శివ, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్త సావిత్రమ్మ తదితరులు పాల్గొన్నారు.



## గత వైసిపి పాలకులు రాజధాని ,పోలవరం నిర్మాణాన్ని

# పూర్తిగా నాశనం చేశారు

- ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రానికి సంపద సృష్టించి ఏపీని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు
- ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వెల్లడించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి
- మరో 20 ఏళ్లు చంద్రబాబు సీఎంగా ఉంటే స్వర్ణాంధ్ర సాధ్యం
- త్వరలో రైతుల ఖాతాకు అన్నదాత సుఖీభవ డబ్బులు





**అనంతపురం జులై 17 నవభూమి** గత ఐదేళ్ల వైసిపి పాలనలో అమరావతి రాజధాని పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తిగా నాశనం చేశారని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి విమర్శించారు. పుట్టపర్తి నియోజకవర్గంలోని ఓడి చెరువు మండలం మిట్టపల్లి పంచాయతీలోనీ వణుకువారిపల్లిలో ఇంటింటికి కూటమి ప్రభుత్వ పాలన కార్యక్రమంలో భాగంగా గురువారం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలకు వెల్లడించారు. మిట్టపల్లి పంచాయతీ వణుకు వారిపల్లికి విచ్చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కి గ్రామస్తులు అపూర్వ స్వాగతం పలికారు. పూల వర్షం కురిపిస్తూ టపాసులు కాలుస్తూ ప్రజలు నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, గత ఐదేళ్ల వైసిపి పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఆర్థికంగా సర్వనాశనం చేశారన్నారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారంలోకి రాగానే అమరావతి రాజధాని ,పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. ఎన్నికలకు ముందు టిడిపి ప్రజలకు ఇచ్చిన హామీల్లో తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో చదివే ప్రతి విద్యార్థికి వారి తల్లి ఖాతాలో రూ.15 వేలు ప్రభుత్వం జమ చేస్తోందని తెలిపారు. అంతేకాకుండా 3వేలు ఉన్న పెన్షన్ రూ. 4 వేలకు పెంచి ప్రతినెల 1వ తారీఖున సాయంకాలం లోపు 64 లక్షల పేద కుటుంబాలకు పింఛన్లు మంజూరు చేసిన చేసిన రాష్ట్రం దేశంలో ఒకే ఒక్క ఆంధ్రప్రదేశ్ కే దక్కుతుందని తెలిపారు. అప్పుల రాష్ట్రానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంపద సృష్టించి కర్తగా అండగా ఉన్నారని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ సమార్థవంతమైన సుపరిపాలనను చంద్రబాబు అందిస్తున్నారని తెలిపారు. ఎన్నికల హామీల్లో ప్రతి ఏటా మూడు గ్యాస్ సిలిండర్లు మహిళలకు ఉచితంగా అందజేస్తున్నారు. అంతే కాకుండా త్వరలో రైతులకు ఇచ్చిన హామీ మేరకు ఏటా రూ.20వేలు పంట పెట్టుబడి సాయం కింద తొలి విడతగా 7000 రూపాయలు రైతు ఖాతాలో అందజేస్తామని తెలిపారు. అంతేకాకుండా ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామన్నారు. మరో 20 ఏళ్లు రాష్ట్రంలో చంద్రబాబునాయుడే ముఖ్యమంత్రి గా ఉండాలని రాష్ట్ర ప్రజలు కోరుకొంటున్నారని అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే శక్తి సామర్థ్యాలు ముఖ్యమంత్రులు ఉన్నాయన్నారు. సంక్షేమం,అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పని చేస్తున్నారని తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంతో కూటమి ప్రభుత్వంలో ఏడాదిలో చేసిన అభివృద్ధి పనులను సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ప్రజలకు తెలియజేసి అందులో మంచి,చెడు లను గుర్తించడం జరుగుతుందని తెలిపారు. 2019 నుంచి 2004 కొనసాగిన వైసీపీ పాలనలో రాష్ట్రంలో ఒక చీకటి పాలన సాగిందని అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపించే సమర్థవంతమైన నాయకుడు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నారని పేర్కొన్నారు. జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రం లో ఆర్థిక విధ్వంసం కొనసాగిందని మరో 50 ఏళ్లు అభివృద్ధిలో రాష్ట్ర వెనుకబడిందన్నారు. ఇలాంటి తరుణంలో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. దేశానికే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో ఒక రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతున్నారని కొనియాడారు. రాష్ట్రంలో 204 అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేసి పేదలకు మూడు పూటలా కడుపునిండా అన్నం తినే భాగ్యాన్ని కూటమీ ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గంలో 193 చెరువులు 2 రిజర్వాయర్లను కృష్ణాజిల్లాలతో నింపి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడమే నా ఆశయం అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్ని వర్గాల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చారని కొనియాడారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఏపి లో అభివృద్ధి జరుగుతుందని మరో ఐదేళ్లలో అభివృద్ధి ఆంధ్ర ప్రదేశ్ గా మారుతుందన్నారు. కూటమి ప్రభుత్వంలో చేస్తున్న అభివృద్ధి పనులను సంక్షేమ పథకాలను వారికి ఎమ్మెల్యే స్వయంగా వివరించారు. వణుకు వారి పల్లి లో వైసీపీ సర్పంచ్ నిర్వాకంతో గ్రామంలో కనీసం త్రాగడానికి నీళు కూడా అందడం లేదని ఎమ్మెల్యే దృష్టికి పలువురు మహిళలు తీసుకొచ్చారు. తప్పకుండా నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని అక్కడే ఉన్న ఎంపీడీవో ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు ఎమ్మెల్యే నీటి పరిష్కారానికి ఆదేశాలు ఇచ్చారు. ఓడి చెరువు మండలంలో 108 సర్వీసు సకాలంలో ప్రజలకు సేవలు అందించడం లేదని , 108 వాహన సిబ్బంది నిర్వాహకం వల్ల తన కుమారుడు ముబారక్ ప్రాణపాయస్థితికి చేరుకున్నారని ఇనగలూరు చెందిన మౌలాసాబ్ ఎమ్మెల్యేకి ఫిర్యాదు చేశారు. తప్పకుండా ఈ విషయంపై జిల్లా వైద్యాధికారుల దృష్టికి తీసుకెళ్లి అందుకు బాధ్యులైన వారిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో అధునాతన కంప్యూటింగ్‌లో

# గణాంకాల పాత్ర అనే అంశంపై ఉపన్యాసం



**బాపట్ల - నవభూమి :** బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం అధునాతన కంప్యూటింగ్‌లో గణాంకాల పాత్ర" అనే అంశంపై అతిథి ఉపన్యాసం ఎంతో విజ్ఞానభరితంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని సైబర్ సెక్యూరిటీ, డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ , కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగాలు సంయుక్తంగా నిర్వహించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు , కార్యదర్శి మానం నాగేశ్వరరావు , గవర్నింగ్ బాడీ మెంబెర్స్ పి. నాగ రాజు , పి. భావన్నారాయణ చౌదరి , టి. సుబ్బా రావు , ప్రిన్సిపాల్ డాక్టర్. ఎన్. రామాదేవి , హాజరై గణాంకాల ప్రాముఖ్యతపై తమ విలువైన అభిప్రాయాలను తెలియజేశారు. ముఖ్య వక్తగా హాజరైన వెంకట్ ఇక్కుర్తి , (గణాంకవేత్త, డేటా సైంటిస్ట్, విద్యావేత్త , యు ఎస్ సిటిజన్) "గణాంక పద్ధతులు , కంప్యూటింగ్ యుగం" అనే అంశంపై విశ్లేషణాత్మకంగా ఉపన్యాసం అందించారు.వారు ప్రసంగిస్తూ గణాంకాలు అనేవి కేవలం గణనలు కాదు. ఇవి డేటా వెనుక దాగిన కథనాలను తెలియజేసే శక్తివంతమైన సాధనంగా మారాయి. ఆధునిక కంప్యూటింగ్ పద్ధతుల సహాయంతో ఈ గణాంకాలను ఉపయోగించి జీవితాన్ని మార్చగల పరిష్కారాలను రూపొందించవచ్చు," అని వివరించారు. అంతేకాకుండా, వారు సమయ నిర్వహణ, జీవన నైపుణ్యాలు , ప్రాముఖ్యతను కూడా పేర్కొన్నారు. విజ్ఞానంతో పాటు సరైన వ్యక్తిత్వ వికాసం విద్యార్థుల సంతులిత అభివృద్ధికి ఎంతో అవసరమని ఆయన విశదీకరించారు. అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు గణాంకాలు అనేవి కంప్యూటింగ్ రంగానికి ఒక మూలస్తంభం వంటివి. ఇవి డేటాలోని లోతైన అర్థాలను వెలికితీయడంలో కీలక పాత్ర పోషిస్తాయి. అని వ్యాఖ్యానించారు.కార్యదర్శి మానం నాగేశ్వరరావు ప్రస్తుత డేటా శతాబ్దంలో గణాంకాల విజ్ఞానం లేకుండా డేటా శాస్త్రం, మెషిన్ లెర్నింగ్ వంటి రంగాలు అసంపూర్తిగా ఉంటాయి. అని అభిప్రాయపడ్డారు.ప్రిన్సిపాల్ డాక్టర్. ఎన్. రామాదేవి ఈ సందర్భంగా ఇప్పటి తరం విద్యార్థులు గణాంకాల ప్రాముఖ్యతను బలంగా గ్రహించాలి. ఇవి పరిశోధన, డేటా ఆధారిత నిర్ణయాలు, సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధిలో కీలకమైన మార్గదర్శక శక్తిగా మారుతున్నాయి. ఈ తరహా ఉపన్యాసాలు విద్యార్థుల్లో విశ్లేషణాత్మక ఆలోచనాశైలిని పెంపొందించడంలో ఎంతో దోహదపడతాయి. అని తెలియచేసారు సైబర్ సెక్యూరిటీ విభాగాధిపతి ప్రొఫెసర్ వి. చక్రధర్, డేటా సైన్స్ విభాగాధిపతి డాక్టర్. పి. పర్ధసారధి , ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగాధిపతి డా. కె. మనీదీప్ ఈ ఈవెంట్‌లో పాల్గొని సమన్వయం చేశారు.

# ఏడాది పాలనలో ప్రజలలో విశేష స్పందన: మంత్రి డోల



**అమలాపురం .జులై18.నవభూమి.** అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలులో సుపరిపాలనలో తొలుగడుగు కార్యక్రమంలో గురువారం మంత్రి డోల బాలాఆంజనేయస్వామి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు అనంతరం ఇంటింటా తిరిగి ఏడాది పాలనలో జరిగిన అభివృద్ధిని ప్రజలను అడిగి తెలుసుకున్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ఏడాది పాల నుంచి ప్రజల్లో విశేష స్పందన వస్తుందని అన్నారు ఉద్యోగుల కి జీతాలు ఇస్తున్న ఘనత. చంద్రబాబు సొంతం అని బాబు పాలనలో పెన్షనర్లు ఉద్యోగులు . ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని అన్నారు అనంతరం రాజోలు గురుకుల పాఠశాలను ఎమ్మెల్యే దేవా వరప్రసాద్ తో కలిసి సందర్శించారు విద్యార్థినులను అన్ని విషయాలు అడిగి తెలుసుకున్నారు విద్యార్థులకు పెడుతున్న . మెనూ వసతులపై గురుకుల మేట్రిన్ ని. ఆరా తీశారు గురుకుల పాఠశాల తీరుపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో. ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బర్లీ రైతులకు అండగా ప్రభుత్వం: కుట్రలతో అడ్డుపడే ప్రయత్నాలు దుర్మార్గం

## చౌకబారు కుట్రలకు పాల్పడితే ఉపేక్షించం

## ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు



**పర్చూరు, జూలై 17 (నవ భూమి)** రైతుల సంక్షేమం కోసం బర్లీ పొగాకు కొనుగోలుపై ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని, దీనికి వ్యతిరేకంగా వైసీపీ నేతలు కుట్రలు చేస్తుండటం దుర్మార్గమని పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు తీవ్రంగా విమర్శించారు. రైతుల కష్టాలను దృష్టిలో ఉంచుకొని మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా కొనసాగుతుందని తెలిపారు. మూడు నెలలపాటు కొనుగోలు కేంద్రాలు నిర్విరామంగా పనిచేస్తాయని, మొదటి నుంచి స్లాట్లకు టైం పడుతుందని స్పష్టం చేసినట్టు గుర్తుచేశారు. ఈ తరుణంలో కొందరు వ్యక్తులను అడ్డం పెట్టుకొని రైతులపై కుట్రలు చేయడం తగదని హెచ్చరించారు. "రైతులకు ధైర్యం చెప్పాల్సిన సమయంలో తప్పుడు కథనాలతో మానసికంగా కుంగిపోయేలా చేయడం బాధాకరం," అని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సాహసోపేత నిర్ణయంతో ప్రభుత్వం చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా బర్లీ కొనుగోలుకు ముందుకొచ్చిందని అన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం తప్పుడు కథనాలు ప్రచురించడం బాధ్యతారాహిత్యంగా ఉందని, నిజాలను వక్రీకరించి రైతుల్ని భయభ్రాంతులకు గురిచేయడం తగదని అన్నారు. ప్రభుత్వం చివరాకూ రైతుల పక్షాన నిలుస్తుందని, చౌకబారు కుట్రల పట్ల ఉపేక్ష ఉండదని స్పష్టం చేశారు. ఇప్పటికైనా తీరు మార్చుకొని, రైతులకు ధైర్యం ఇచ్చే దిశగా కార్యాచరణ తీసుకోవాలి. ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఉంటే స్వాగతిస్తాం," అని ఏలూరి సాంబశివరావు తెలిపారు.

# సకాలంలో విధులకు హాజరై సమస్యలను పరిష్కరించాలి



**మాడుగుల జులై 18 నవభూమి:** మండలం లోని జంపిన , ఎం.కోడూరు , శంకరం పంచాయితీల్లో గురువారం ఎంపిడిఓ కె.అప్పారావు సందర్శించారు. ఈ సందర్భంగా కార్యదర్శులతో మాట్లాడుతూ కార్యదర్శులు అందరూ సకాలం లో విధులకు హాజరై గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని గ్రామ కార్యదర్శులకు , సచివాలయం సిబ్బందిని ఆదేశించారు. అనంతరం గ్రామాల్లో పారిశుధ్య పనులను , సంపద తయారీ కేంద్రాలను పరిశీలించి అధికారులకు తగిన సూచనలు చేశారు.

# వీర నారాయణంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం



**మాడుగుల జులై 18 నవభూమి :** మండలంలోని వీర నారాయణం గ్రామంలో గురువారం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి పాల్గొని ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందజేస్తూ ఏడాది కాలంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి వివరించారు. అభివృద్ధి సంక్షేమాన్ని రెండు కళ్ళు గా భావించి ప్రజలకు మంచి చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని కోరారు. మంచి చేస్తున్నా ప్రభుత్వానికి చేయూత నివ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పల రాజు,స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్‌లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

**అనంతపురం, జులై 17 నవభూమి:** రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ప్రారంభం కోసం అన్ని విధాలా ఏర్పాట్లు వెంటనే పూర్తి చేసి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ను ఏర్పాటు చేయనున్న అనంతపురం నగరంలోని జేఎన్టీయూ అడ్మిన్ బిల్డింగ్ లో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 19వతేదీన శనివారం రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ను తిరుపతి నుంచి వర్చువల్ గా ప్రారంభించడం జరుగుతుందన్నారు. నగరంలోని జేఎన్టీయూ అడ్మిన్ బిల్డింగ్ లో రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ప్రారంభం కోసం అన్ని రకాల ఏర్పాట్లను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. సెంటర్ ను పరిశుభ్రంగా ఉంచేలా చూడాలని, అవసరమైన లైటింగ్ ఏర్పాటు చేయాలని, లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, ఆర్.అండ్.బి ఎస్ఈ మురళీకృష్ణ, డిఈ వి.రాజగోపాల్, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాపరెడ్డి, ఆర్.అండ్.బి జెఈ బాల కాటమయ్య, పాల్గొన్నారు.



నవభూమి
www.navabhoomi.in
8 | విజయవాడ | శుక్రవారం | 18, జూలై, 2025

## సుపరిపాలనలో తొలి అడుగులో ఎమ్మెల్యే వేగేశన



**బాపట్ల - నవభూమి :** కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో బాపట్ల పట్టణంలోని 31వ వార్డు నరాలశెట్టివారి పాలెం లో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొని ఇంటింటికీ వెళ్లి గత ఏడాది కాలంలో నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి,పెట్టుబడులు, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకుని, ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, కరపత్రాలను ప్రజలకు అందించారు. ప్రతి కుటుంబాన్ని కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకొని,వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని నాయకులకు, అధికారులకు సూచించారు. అభివృద్ధిని ప్రతి ఇంటికి చేరవేయాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివ సాంబి రెడ్డి,రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి తాత జయప్రకాష్ నారాయణ, బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు,వార్డు ప్రెసిడెంట్ అనీఫ్, మాజీ కౌన్సిలర్ యక్కలదీవి నాగరాజు,యూనిట్ ఇన్ ఛార్జ్ బూర్లె రామ సుబ్బారావు , కూచిపూడి శ్యాంసుందర్ ,బూత్ ఇన్ ఛార్జ్, వార్డు కమిటీ నాయకులు,తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైస్సార్సీపీ కార్యకర్తలపై, నాయకులపై పెడుతున్న అక్రమ కేసులుపై పూర్తి స్థాయిలో విచారణ చేయాలి




**బాపట్ల - నవభూమి :** జిల్లాలో వైఎస్ఆర్‌సిపి కార్యకర్తలు,నాయకులపై అక్రమంగా కేసులు పెడుతూ కూటమి నాయకులు పబ్బం గడుపుతున్నారని వైసీపీ జిల్లా అధ్యక్షుడు మాజీమంత్రి మేరుగు నాగార్జున తెలిపారు.బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడిని గురువారం కలిసి జిల్లాలో వైసీపీ క్యాడర్‌పై నమోదవుతున్న అక్రమ కేసులను పరిశీలన చేయాలని వివరించినట్లు తెలిపారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో వైసీపీ నాయకులు కార్యకర్తలపై టిడిపి నేతలు ఉద్దేశపూర్వకంగా అక్రమంగా కేసులు పెడుతున్నారని వాటిని పూర్తిస్థాయిలో విచారించి అక్రమ కేసులు కట్టే పోలీస్ సిబ్బందిని హెచ్చరించాలని కోరారు.ప్రధానంగా రేపల్లె నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులపై అక్రమంగా కేసులు పెడుతున్న పరిస్థితి నెలకొందని ఎస్పీకి గుర్తు చేశామన్నారు.వైసీపీ క్యాడర్‌కు సంబంధం లేని విషయాల్లో కావాలనే కుట్రతో కేసులు నమోదు చేస్తున్నారని తెలిపారు.స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుల్లో ఇతరులను అని ఉంచుతూ వైసీపీలో యాక్టివ్‌గా ఉండే కార్యకర్తలు నాయకులపై కేసులు నమోదు చేస్తూ ఇబ్బందులు గురి చేస్తున్నారని తెలిపారు.అధికారం ఎవరికి శాశ్వతం కాదని అధికారం అడ్డం పెట్టుకొని అక్రమ కేసులు పెడితే భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా అక్రమ కేసులు కట్టకుండా పోలీసు వ్యవస్థను పటిష్టంగా ఉంచారన్నారు.ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేకు కోపమొచ్చిన ఎమ్మెల్యేను ప్రశ్నించిన అక్రమంగా కేసులు పెడుతున్న పరిస్థితి నెలకొందన్నారు.ఈ విషయాలన్నిటిపై ఎస్పీకి వివరించామని తెలిపారు.కూటమి నాయకులు చెప్పినట్టుగా అధికారులు ఉంటే రాబోవు రోజుల్లో తప్పకుండా పరిశీలన చేస్తామని చట్టప్రకారం చర్యలు ఉంటాయని తెలిపారు.వైసీపీ నాయకత్వం అంతా కార్యకర్తలకు అండగా ఉంటామని బాధ్యతాయుతంగా ఉంటామని జగన్ చెప్పినట్టు ఏ ఒక్కరికి అన్యాయం చేయకుండా ముందుకు సాగుతామని నాగార్జున తెలిపారు.వైసీపీ నాయకులు కార్యకర్తలుపై పెడుతున్న అక్రమ కేసును పరిశీలించి ఎత్తివేయాలని ఎస్పీని కోరినట్లు తెలిపారు.మాజీ ఉపసభాపతి కోన రఘుపతి మాట్లాడుతూ పలు నియోజకవర్గంలోని సిఐలు,ఎస్సైలు స్థానికంగా ఉండే కూటమి నాయకుల మాటలు విని వారికి నచ్చని వైసీపీ నాయకులపై పెడుతున్న తప్పుడు ఫిర్యాదులకు ఎటువంటి విచారణ లేకుండా కేసులు నమోదు చేస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని తెలిపారు.ఎస్పీ ఈ విషయాలపై దృష్టి సారించాలని జిల్లాలో శాంతి భద్రతలను పరిరక్షించాలని చట్టబద్ధంగా న్యాయబద్ధంగా పోలీసులు వ్యవహరించాలని కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వేమూరు ఇంచార్జ్ వరికూటి అశోక్ బాబు,రేపల్లె ఇంచార్జ్ ఈఊరి గణేష్,నాయకులు,కుక్కలిగడ్డ చెంచయ్య,కోకి రాఘవరెడ్డి,ఏడుకొండలు రెడ్డి జోగిరాజా, అడే చందు తదితరులు ఉన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన టిడిపి నేత

### కాటప్ప గారి రామలింగారెడ్డి

**అనంతపురం జూలై 17 నవభూమి** కర్నూలు విమానాశ్రయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని మర్యాదపూర్వకంగా కలిసిన టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి (కోడుమూరు నియోజకవర్గ పరిశీలకుడు) కాటప్పగారి రామలింగారెడ్డి. ప్రస్తుత శింగనమల నియోజకవర్గ పరిస్థితులపైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కాటప్ప గారి రామ లింగారెడ్డి తో చర్చించారు. నియోజకవర్గంలో శాంతిభద్రతలు ఎలా ఉన్నాయి, రాజకీయ పరిస్థితులు ఎలా ఉన్నాయని కాటప్ప గారి రామలింగారెడ్డి తో ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు.



## వసతి గృహాల్లోని
# విద్యార్థుల చదువులు మెరుగుపడాలి



జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



**బాపట్ల - నవభూమి :** వసతి గృహాల్లోని విద్యార్థుల చదువులు మెరుగుపడాలి, వారి సంక్షేమమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగుల సంక్షేమ ప్రభుత్వ వసతి గృహాల నిర్వహణపై ఆ శాఖల జిల్లా అధికారులతో గురువారం ఆయన స్థానిక కలెక్టరేట్లో సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల ఉన్నతమైన భవిష్యత్తుకు పునాదులు వేయాలని కలెక్టర్ చెప్పారు. వసతి గృహాలలోని విద్యార్థులను మీ సొంత పిల్లలుగా భావించాలన్నారు. వారి చదువుల కొరకు ప్రభుత్వం వెచ్చిస్తున్న నిధులు వృధా కారాదన్నారు. వసతి గృహాలలో మంచిగా చదువుకోవడానికి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలన్నారు. విద్యార్థుల సంరక్షణ బాధ్యత వసతి గృహ సంక్షేమ అధికారులదేనన్నారు. ఏ ఎస్ డబ్ల్యూ ఓ లు, ఏబిసిడబ్ల్యూఓ లు ప్రతిరోజు ఒక వసతి గృహాన్ని విధిగా తనిఖీ చేయాలన్నారు. జిల్లా సంక్షేమశాఖల అధికారులు వారంలో మూడు వసతి గృహాలను తప్పనిసరిగా తనిఖీ చేయాలన్నారు. 25 ఎస్సీ సంక్షేమ వసతి గృహాలలోని 1,474 విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని చెప్పారు. అలాగే జిల్లాలోని 10 ఎస్టీ వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో మొత్తం 779 మంది విద్యార్థులు ఉండగా, 27 బిసి వసతి గృహాలలో 827 మంది విద్యార్థులు ఉన్నారన్నారు. విద్యార్థుల హాజరు, ఎఫ్ ఆర్ ఎస్ వివరాలు ప్రతిరోజు కలెక్టర్ కార్యాలయానికి పంపాలన్నారు. వసతి గృహాలలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను హెచ్ డబ్ల్యు ఓ లు, జిల్లా సంక్షేమ అధికారుల ఫోన్లకు అనుసంధానించాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో అడ్మిషన్లు పెరగడానికి వారం రోజులపాటు గ్రామాలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. భావితరాల కొరకు వసతి గృహాలను సమర్థంగా నిర్వహించాలని ఆయన పలు సూచనలు చేశారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండడానికి ప్రభుత్వం నిర్దేశించిన మెనూ పక్కాగా అమలు చేయాలని కలెక్టర్ వెంకట మురళి ఆదేశించారు. అధిక పోషక విలువలు ఉండేలా ప్రభుత్వమే మెనూ జారీ చేసిందన్నారు. ఆప్రకారమే నాణ్యమైన భోజనం, అల్పాహారం విద్యార్థులకు అందించాలన్నారు. నాణ్యత లోపిస్తే విద్యార్థులు రోగాలకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. వంటశాలలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆహారం కలుషితం గాకుండా చూసుకోవాలన్నారు. భోజనం తయారీలో నాణ్యత లోపించినా, నిర్లిప్తంగా వ్యవహరించిన వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నాలుగో తరగతి ఉద్యోగుల పనితీరు సరిగా లేకపోతే తక్షణమే నివేదిక పంపాలన్నారు. వసతి గృహాలలో పరిశుభ్రమైన తాగునీరు ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్వో ప్లాంట్లు చక్కగా వినియోగించుకోవాలన్నారు. వసతి గృహాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పరిసర ప్రాంతాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు పంచాయతీ అధికారులు చేపట్టాలన్నారు. వసతి గృహాలను నెలలో రెండు పర్యాయాలు వైద్యాధికారులు పరిశీలించాలన్నారు. అనుమతి లేకుండా విద్యార్థులను ఎట్టి పరిస్థితులలో బయటకు పంపరాదని హెచ్చరించారు. సచివాలయంలోని మహిళా పోలీస్ ప్రతిరోజు తమకు కేటాయించిన వసతి గృహాలను తనిఖీ చేయాలన్నారు. వసతి గృహాల వద్ద పోలీస్ పెట్రోలింగ్ ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారిని జె రాజాదిబోరా, బిసి సంక్షేమ అధికారిని శివలీల, ఎస్టి సంక్షేమ శాఖ అధికారి ప్రకాష్ రావు, మహిళ, శిశు సంక్షేమశాఖ పిడి రాధా మాధవి, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఏడి సువార్త, సహాయ సంక్షేమ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సిగి తిమ్మప్ప కొండలో 15వేల సంవత్సరాల నాటి రాతియుగం
# మానవుని సమాధులు

- రాతియుగం నాటి సమాధులు కోసిగిలో ఉండడం అద్భుతం
- కోసిగి కొండల్లో ఉన్న సమాధులు చరిత్ర కలిగిన సమాధులు





**కోసిగి.జులై17 (నవభూమి)** మండల కేంద్రమైన కోసిగి తిమ్మప్ప కొండల్లో అతి పురాతన మైన పురావస్తు ప్రాధాన్యత కలిగిన 15 వేల సంవత్సరాల క్రితం నాటి రాతియుగం మానవుని డాల్మెన్, సిస్ట్ సామాధులు ఉండడం తో కోసిగి ప్రాంతం ఒక చరిత్ర కలిగిన ప్రాంతంగా చెప్పవచ్చునని ఐటిఐ రిటైర్మెంట్ ప్రొఫెసర్, ఇండియన్ నేషనల్ ట్రస్ట్ ఫర్ ఆర్ట్స్, కల్చర్ హెరిటేజ్ లైఫ్ మెంబర్ డాక్టర్ రామయ్య శర్మ తెలిపారు. కోసిగి లో పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న నాగన్న ఇచ్చిన సమాచారం మేరకు గురువారం నాడు నాగన్న,మరియు కొంతమంది కోసిగి యువకులతో కలసి కోసిగి తిమ్మప్ప కొండను ఎక్కిఅక్కడున్న సమాధులను పరిశీలినట్లు ఆయన తెలిపారు. కర్నూల్ జిల్లాలో ముక్యంగా ఆదోని ప్రాంతంలో రాతియుగం నాటి మానవుని అడుగులు, జీవించిన ఆనవాళ్లు ఉన్నాయని ,ఆలూరు కు సమీపంలోని దేవరగట్టు దగ్గర గల విరుపాపురం గ్రామ సమీపంలో రాతి యుగం నాటి పెట్రో గ్లీప్స్ ఉన్నాయని, అప్పట్లో ఆబొమ్మలు రాతియుగం నాటి మానవులు గీసిన బొమ్మలని ఆయన తెలిపారు.కోసిగి తిమ్మప్ప కొండల్లో కూడా రాతియుగం నాటి మానవుని సమాధులు ఉండటం అత్యద్భుతం అని ఆయన అన్నారు.దాదాపుగా అప్పట్లో 200 పైగా డాల్మెన్ సామాధులు ఉండి ఉండవచ్చు నని, చారిత్రక స్పృహ లేక పోవడం వలన అవి ధ్వంసం కాబడ్డాయని, కేవలం ప్రస్తుతం ఒకటి మాత్రమే మిగిలి ఉందని ,దీంతో పాటు ప్రస్తుతం ఉన్న సిస్ట్ సమాధులు ఉన్నాయని వీటన్నింటినీ సంరక్షించుకో వలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన తెలిపారు. కోసిగి తిమ్మప్ప కొండ వెనుక భాగంలో గల గుహల్లో రాతి యుగం నాటి మానవుని జీవనం సాగి ఉండవచ్చునని , కొండలో పెద్ద గుంపు జీవించి ఉండి ఉండవచ్చునని ఆయన తెలిపారు ఎందుకంటే వారికి కావలసిన పెద్దపెద్ద గుహలు,నీటి జలపాతాలు తిమ్మప్ప కొండల్లో ఉన్నాయని ఆయన తెలిపారు.ఈ విషయమై కేంద్ర, రాష్ట్ర పురవాస్తు శాఖవారి దృష్టికి తీసుకెళ్ల తున్నట్లు అలాగే కర్నూల్ జిల్లా కలెక్టర్ వారి దృష్టి కి కూడా తీసుకెళుతానని ఆయన తెలిపారు.అలాగే పురావస్తు,శాఖ, పర్యాటక శాఖ వారు ఒక సారి కోసిగిలోని తిమ్మప్ప కొండను సందర్శించి పురాతన చరిత్ర కలిగిన ఈ ప్రాంతాన్ని పరిశీలించి పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కోసిగి ప్రజలు కూడా అవగాహన కలిగి పురావస్తు ప్రాధాన్యత కలిగిన ఆ సమాధులను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని , ధనం, ఉందని డబ్బు ఉందని మూఢనమ్మకాలతో కొంతమంది దుండగులు ధ్వంసం చేస్తే రాతియుగం నాటి మానవుని ఎముకలు తప్ప మరేమీ దొరకదని ఆయన తెలిపారు. అవగాహన కలిగి తిమ్మప్ప కొండలో ఉన్న రాతియుగం నాటి మానవుని సమాధులను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన కోరారు..

## నేడు డంపింగ్ యార్డులో బయో మైనింగ్‌ను ప్రారంభించనున్న ఎమ్మెల్యే



**అనంతపురం జూలై 17 నవభూమి** అనంతపురం నగరంలోని గుత్తి రోడ్డులో ఉన్న డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అడుగులు వేస్తున్నారు. ఇందులో మొదటి అంకానికి నేడు శ్రీకారం చుట్టనున్నారు. డంపింగ్ యార్డులో ఉన్న చెత్తను తరలించేందుకు నేడు బయోమైనింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. డంపింగ్ యార్డు వలన ఇప్పటికే రాజీవ్ కాలనీ పంచాయతీ పాటు మరికొన్ని కాలనీల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే జాతీయ రహదారిలో వాహనదారులకు కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించబోతున్నారు. ప్రస్తుతం ఇక్కడున్న చెత్తను బయోమైనింగ్ ద్వారా ఎరువుగా మార్చాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకో ఇటీవల టెండర్ల ప్రక్రియ కూడా పూర్తైంది. జిగ్మా గ్లోబల్ ఎన్విరాన్ సెల్యూషన్స్ సంస్థ ఈ పనులు చేయబోతోంది. మొత్తం రూ.12.217కోట్లకు టెండర్ దక్కించుకుంది. ఇప్పటికే ఇందుకు సంబంధించిన మిషన్లను డింపింగ్ యార్డులో అమర్చారు. 1,68,285 మెట్రిక్ టన్నుల చెత్తను తరలించనున్నారు. నేడు ఈ పనులను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రారంభించనున్నారు. గతంలో ఎదురైన అనుభవాలను దృష్టిలో ఉంచుకుని.. పారదర్శకంగా ఈ ప్రక్రియ సాగేలా చర్యలు తీసుకుంటున్నారు. మరోవైపు 2, 18, 19, 20, 20, 24 డివిజన్లలో డ్రైనేజీలు, 5వ డివిజన్ లో రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేయనున్నారు. మొత్తం కోటి 70లక్షలతో ఈ పనులను చేపడుతున్నారు.


## నీటి కోసం కాలువలు తవ్వుతున్న రైతులు



**మాడుగుల జులై 18 నవభూమి :** మండలం లోని తునివలస గ్రామంలో రైతులు వర్షాలు లేక వరి నాట్లు వేసుకొని రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.సాగు నీటి కోసం కాలువలు సక్రమంగా లేవు.కాలువలు సక్రమం గా లేకపోవడం తో నీరు పారడం లేదు.దీంతో ఈ విషయం పై గ్రామ టీడీపీ నాయకుడు, కోణాం జలాశయం వైస్ చైర్మన్ కొట్యాడ చిన్నం నాయుడు స్పందించారు.చైర్మన్ చిన్నం నాయుడు,డైరెక్టర్ గూటాల అప్పలనాయుడు ఆధ్వర్యంలో గురువారం రైతులు స్వచ్ఛందంగా కాలువలు తవ్వుకుంటున్నారు.

## పెద్దేరు జలాశయం ద్వారా 80 క్యూ సెక్కుల నీరు విడుదల

**మాడుగుల జులై 18 నవభూమి :** మండలం లోని జాలంపల్లి గ్రామం లో పెద్దేరు జలాశయం ద్వారా గురువారం తెల్లవారుజామున 80 క్యూ సెక్కుల నీటిని విడుదల చేసినట్లు జలాశయ ఏఈ సుధాకర్ రెడ్డి తెలిపారు.జలాశయం నీటి మట్టం 137 మీటర్లు కాగా గురువారం తెల్లవారుజామున 136.40 కి చేరడం తో పాటు జలాశయం లో 6 మిల్లి లీటర్ల వర్షపాతం నమోదై 35 క్యూ సెక్కుల నీరు జలాశయం లో చేరింది.కావున రాచకట్టు ద్వారా 40,ఆర్ ఎం సి ద్వారా 40 క్యూ సెక్కుల నీటిని విడుదల చేసినట్లు ఆయన తెలిపారు.



# స్టాంపుల కుంభకోణంలో ఏనుగు పాత్ర ఉందా? ఎలక పాత్ర ఉందా

- మద్యంలో అధికార పార్టీ ప్రతినిధులు దోచుకు తింటున్నారు
- కళ్యాణదుర్గం నియోజవర్గంలో 300 బెల్ట్ షాపులున్నాయి

**అనంత పురం జూలై 17 నవభూమి బ్యూరో:** కళ్యాణ్ దుర్గం నియోజవర్గంలో స్టాంపుల కుంభకోణం టెల్గి కుంభకోణం కంటే పెద్దది. కళ్యాణ్ దుర్గం నియోజవర్గ కేంద్రంలో ఓ వ్యక్తి నూరు రూపాయలు స్టాంపుకు మూడు సున్నలు జోడించి ట్యాంపరింగ్ చేశారని దాదాపు 15 వేల స్టాంపుల ట్యాంపరింగ్ చేశారని దీని వెనుక ఏనుగు హస్తముందా లేక ఎలక హస్తముందా అంటూ బహిర్గతం చేయాల్సిన విషయం ప్రభుత్వంపై ఉంది. గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కృష్ణ యాదవ్ 30 వేల కోట్ల కుంభకోణం జరిగితే అప్పుడు చంద్రబాబు నాయుడు మంత్రిగా ఉన్న కృష్ణ యాదవను ప్రభుత్వం నుంచి సస్పెండ్ చేశారని ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎందుకు చర్యలు తీసుకోలేదని మాజీ ఎంపీ కళ్యాణ్ దుర్గం వైసిపి సమన్వయకర్త తలారి రంగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం విజయవాడ నగరంలోని తాడేపల్లి వైసిపి కార్యాలయంలో మాజీ ఎంపీ తలారి రంగయ్య విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ తలారి రంగయ్య మాట్లాడుతూ కళ్యాణ్ దుర్గం నియోజవర్గంలో ప్రతి గ్రామంలో మద్యం ఏరులై పారుతోందన్నారు. తాగడానికి మంచినీరు ఇవ్వకపోయినా మద్యం మాత్రం ప్రతి గ్రామంలో దొరుకుతుందన్నారు. కళ్యాణ్ దుర్గం నియోజవర్గంలో దాదాపు 300 బ్రాందీ షాపులు ఉన్నాయన్నారు. కళ్యాణ్ దుర్గం రూరల్ మండలంలో 80, సెట్టూరులో 40, బ్రహ్మసముద్రంలో 40, మున్సిపాలిటీలో 40, కుందుర్పిలో 80 బెల్ట్ షాపులు ఉన్నాయన్నారు. మొత్తం కలిపి 296 బెల్ట్ షాపులు ఉన్నాయని షాపులు నిర్వహించే వారి పేర్లు కూడా ఆధారాలతో బయట పెడతానన్నారు. ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మద్యంలో ఇన్ని అవకతవకలు ఉన్న పట్టించుకోవడం లేదని అన్నారు. స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు పూర్తి అయిందని అయితే ఏ ముఖ్యమంత్రి కూడా నాణ్యమైన మద్యాన్ని సరసమైన ధరలకు అందిస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఏ ముఖ్యమంత్రి అయిన ప్రజలకు నాణ్యమైన ఆరోగ్యాన్ని, నాణ్యమైన విద్యను అందిస్తామని చెబుతుంటారు. అయితే చంద్రబాబు నాయుడు నాణ్యమైన మద్యాన్ని అందిస్తామని చెప్పి ప్రజల ఆరోగ్యాలను దెబ్బ తీయడం జరుగుతుందన్నారు. ఒక్కో బాటిల్ పై పది రూపాయలు, 20 రూపాయలు అదనంగా అమ్ముతూ మద్యం ప్రియులను మోసం చేస్తున్నారన్నారు. కళ్యాణ్ దుర్గం నియోజకవర్గంలో 9 వైన్ షాపుల నుండి 10 వైన్ షాపుల వరకు కళ్యాణి వైన్స్ అనే పేరుతోనే ఉన్నాయన్నారు. ఇలా ఒకే పేరు మీద 10 షాపులు ఎలా ఉంటాయని మాజీ ఎంపీ తలారి రంగయ్య ప్రశ్నించారు. కళ్యాణ్ దుర్గం ఎమ్మెల్యే వందల కోట్లు, వేలకోట్లు సంపాదించారన్నారు. ఇటీవల మహానాడులో 50 లక్షల రూపాయలు వారి పార్టీ కోసం విరాళంగా ఇచ్చారన్నారు. కళ్యాణ్ దుర్గం నియోజవర్గంలో 114 చెరువులకు నీరు అందిస్తామని చెప్పి 114 కోళాయిలకు కూడా నీరు అందించిన పాపాన పోలేదన్నారు. బెల్ట్ షాపులు పెడితే బెండు తీస్తామని చెప్పిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి గ్రామంలో బెల్ట్ షాపులు ఉన్న ఎందుకు పట్టించుకోలేదని నిర్వహిస్తున్న దుకాణాలపై ఎందుకు చర్యలు తీసుకోలేదని అన్నారు. తాను ఐదేళ్లుగా ఎంపీగా పనిచేశానని ప్రస్తుతం కళ్యాణ్ దుర్గం వైసిపి సమన్వయకర్తగా ఉన్నానని తాను కళ్యాణ్ దుర్గం నియోజవర్గంలో పర్యటిస్తే తనపై అడ్డుకుంటామని అనడం సమంజసం కాదన్నారు. ఆర్డిటి సంస్థ 21 ఏప్రిల్ 2025 సంవత్సరంలో ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ కాకుండా నిలిపివేయడంతో అందరూ రోడ్లపైకి వచ్చి ధర్నాలు ఆందోళనలు చేశారని అయితే కళ్యాణ్ దుర్గం ఎమ్మెల్యే కి పెద్దగా చదువులేదని 2021 సంవత్సరానికి 2025 ఏప్రిల్ 21 తేదీకి తేడా తెలియదన్నారు. ప్రస్తుత కళ్యాణ్ దుర్గం ఎమ్మెల్యే ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చారని ఒక్క హామీని కూడా నెరవేర్చలేదన్నారు. అనంతపురం ఉమ్మడి జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నారని ఆర్థిక మంత్రి, ఆరోగ్య శాఖ మంత్రి , బీసీ సంక్షేమ శాఖ మంత్రులు ఉన్న ఆర్డిటి సంస్థ ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ తీసుకురావడంలో విఫలం అవుతున్నారన్నారు. రాష్ట్రంలో ఎమ్మెల్యేలు, మంత్రులు అవినీతికి పాల్పడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. కళ్యాణ్ దుర్గం ఎమ్మెల్యే తన ఇంటికి వచ్చినా పర్వాలేదు గాని ఇంటికి వచ్చినప్పుడు కాఫీ టీ ఇచ్చి మర్యాద చేస్తానని అయితే ఎమ్మెల్యే తన కుర్చీలకు అవినీతి మరకలు అంటించకూడదన్నారు. జిల్లా ఎస్పీ స్టాంపుల కుంభకోణంలో తాను ప్రెస్ మీట్ పెట్టిన తర్వాత నలుగురు వ్యక్తులను అరెస్టు చేయడం జరిగిందన్నారు. స్టాంపుల కుంభకోణంలో ప్రభుత్వ ఆదాయానికి తీవ్రంగా గండి కొట్టడం జరిగిందని దీనికి ఎవరు బాధ్యత వహిస్తారని అన్నారు. వంద రూపాయలు స్టాంపులను లక్ష రూపాయల స్టాంపులుగా మార్చారన్నారు. లక్ష రూపాయల్లో 99 వేల 900 రూపాయలు ఎవరి జోబుల్లోకి వెళ్లాయని ఆయన ప్రశ్నించారు.

